


# 500 మందికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత

- యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు శుక్రవారం ప్రజాభవన్‌లో 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

13

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి ఆగస్టు 22 :** జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేస్తాం దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తాం కాంగ్రెస్ అంటేనే కరెంటు కరెంటు అంటేనే కాంగ్రెస్ రానున్న జనవరి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. 2022 అక్టోబర్లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులపై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పాటు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన పరిశ్రమ ఒక్కరోజు ఆలస్యమైన ఆర్థిక భారం తీవ్రంగా రాష్ట్ర ప్రజలపై పడింది అన్నారు. అందరి ఆశీస్సులతో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారిగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. ప్రతివారం నిర్దేశించుకున్న పని పూర్తి కాకపోతే ఎందుకు కాలేదని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ప్రశ్నించి పనిని ముందుకు తీసుకుపోయామని తెలిపారు.

# ఏసీబీ వలలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్

- ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయల లంచం డిమాండ్
- రూ.70 వేలు తీసుకుంటుండగా పట్టుబడిన ప్రైవేట్ టైపిస్టు
- అధికారి ఆదేశాలతోనే డబ్బు తీసుకున్నట్టు వెల్లడి
- లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ సూచన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 :** రంగారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఓ అవినీతి అధికారి చిక్కారు. ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్ ఎస్. రాజేష్ కుమార్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఆయన తరఫున ఒక ప్రైవేట్ వ్యక్తి డబ్బు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ ఫిర్యాదుదారుడి ఆస్తి రిజిస్ట్రేషన్ పని చేసిపెట్టేందుకు సబ్-రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ లక్ష రూపాయలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకునేందుకు వలపన్నారు. లంచం డబ్బులో మొదటి విడతగా రూ.70,000 ఇవ్వాలని సబ్-రిజిస్ట్రార్ సూచించారు. ఈ మొత్తాన్ని నాగోల్‌లో నివాసముంటున్న కె. రమేష్ అనే ప్రైవేట్ దస్తావేజు లేఖరి కార్యాలయంలోని టైపిస్టుకు అందజేయాలని చెప్పారు. బాధితుడు శుక్రవారం రమేష్‌కు డబ్బు ఇస్తుండగా, అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సబ్-రిజిస్ట్రార్



రాజేష్ కుమార్ ఆదేశాల మేరకే తాను ఈ డబ్బును స్వీకరించినట్లు రమేష్ అంగీకరించడంతో, ఇద్దరినీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే ఏమాత్రం భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయవచ్చని తెలిపారు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ Telangana ACB, ఎక్స్ TelanganaACB వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.




# నవభూమి హైదరాబాద్

23 ఆగస్టు,2025 శనివారం | పేజీలు:13

www.epaper.navabhoomi.in


# మహిళా పోలీసుల 3 రోజుల సదస్సు ముగింపు

- పోలీస్ అకాడమీలో వీడ్కోలు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 :** మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది మహిళా పోలీస్ సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది శాంతి భద్రతల సంరక్షణలో రాష్ట్రం నెంబర్ వన్.. పోలీస్ సిబ్బంది జీవితాలు పణంగా పెట్టి సేవలందిస్తున్నారు శాంతిభద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం విద్యా విధానంలో కొత్త ఒరవడి మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని , రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసు తో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం



అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది



సాకారం అవుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు. సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ రాష్ట్రం మనది దీన్ని రక్షించుకునే వాతావరణం ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని వర్క్ షాప్ లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.



## ఆరోగ్యశాఖలో మరోసారి ఉద్యోగాల జాతర

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 -** 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో పెరగనున్న స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మరింత మెరుగు అవనున్న వైద్య సేవలు పల్లెలకు చేరువ అవనున్న స్పెషాలిటీ వైద్య సేవలు ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం మరో 7 వేల పోస్టులకు కొనసాగుతున్న భర్తీ ప్రక్రియ

## విశ్వవిద్యాలయం పీఆర్‌వో బాధ్యతల నుంచి వైదొలిగిన ప్రసన్న

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** గత రెండేళ్లుగా విశ్వవిద్యాలయానికి అదనపు బాధ్యతగా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్‌వో)గా వ్యవహరిస్తున్న డాక్టర్ పీ. ప్రసన్న తన పదవికి రాజీనామా చేశారు. విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం ఆయన ఈ బాధ్యతల నుంచి వైదొలిగినట్లు అధికారికంగా ప్రకటించారు. ఆయన స్థానంలో జి. శ్రవణ్ కొత్త పీఆర్‌వోగా నియమితులయ్యారు. ఇకపై విశ్వవిద్యాలయానికి సంబంధించిన వార్తా సమాచారాన్ని శ్రవణ్ అందిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ, నా పదవీకాలంలో విశ్వవిద్యాలయ వార్తలకు విస్తృత ప్రచారం కల్పించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా స్నేహితులకు వ్యక్తిగతంగా విశ్వవిద్యాలయం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని తెలిపారు.

## హౌసింగ్ బోర్డు స్థలాలపై కృష్ణారావు ఆరోపణలు అవాస్తవం

### కాంగ్రెస్ నేత బండి రమేష్, నాగిరెడ్డిలు తీవ్ర ఖండన



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** హౌసింగ్ బోర్డు స్థలాల విక్రయంపై ప్రభుత్వం డబ్బు సంపాదించుకుంటోం దన్న కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపణలను పిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి శుక్రవారం ఘాటుగా ఖండించారు. ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు. హౌసింగ్ బోర్డు ఏర్పాటు పేదలకు నివాస స్థలం కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని రమేష్ గుర్తు చేశారు. కబ్జాదారుల చెర నుంచి స్థలాలను రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నాటి టీఆర్ఎస్ పాలనలో వందల ఎకరాలు అమ్మినా అప్పులపాలు చేసిందని, బంగారు తెలంగాణ అంటూ రాష్ట్రాన్ని అప్పుల లోయలోకి నెట్టిందని కేటీఆర్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.

హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ద్వారా వచ్చిన డబ్బును కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేదల సంక్షేమానికి వినియోగిస్తుందని రమేష్ స్పష్టం చేశారు. గతంలో కూడా ఈడబ్ల్యూఎస్, ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ కేటగిరీలలో వేల ఇళ్లను నిర్మించి అందించామని తెలిపారు. మీరు చదువుకున్న పాఠశాలలు కూడా కాంగ్రెస్ ఇచ్చిందే అని గుర్తుచేశారు. ప్రభుత్వ స్థలాలన్నీ అమ్మేసి సొమ్ము చేసుకున్న వారే ఇప్పుడు బోధనలు చేయడం ఆశ్చర్యకరం అని రమేష్ ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా క్షీణించిందని ఆరోపించారు.

## ఏనుకూరులో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**ఏనుకూరు నవభూమి, ఆగస్టు 22:** మండల కేంద్రమైన ఏనుకూరులో సినీ నటుడు,పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ కొనిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మున్నూరు కాపు సంగం సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన సెంటర్లో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం..హైదరాబాద్ ఆగమాగం

- శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ నేతల ధ్వజం
- 'సేవ్ హైదరాబాద్-ఛలో సెక్రటేరియట్' ముట్టడి
- సచివాలయం వద్ద నాయకులను అడ్డుకున్న పోలీసులు
- శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, పలువురు నాయకుల అరెస్ట్







**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 22:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో హైదరాబాద్ మహా నగరం ఆగమాగం అయిందని భారతీయ జనతా పార్టీ నేతలు ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం చేపట్టిన "సేవ్ హైదరాబాద్-ఛలో సెక్రటేరియట్" ముట్టడిలో పాల్గొన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి లను సెక్రటేరియట్ వద్ద వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోకి దూసుకెళుతుండగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో పాటు రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గంగల రాధాకృష్ణ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కర్చర్ల ఎల్లేష్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో ప్రజలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నారని విమర్శిచారు. గుంతల రోడ్లు, పారుతున్న డ్రైనేజీ, కంపు కొడుతున్న పారిశుద్ధ్యం సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కృష్ణంరాజు, సీతారామరాజు, గోపాలరావు, వంశీ రెడ్డి, నరేందర్ యాదవ్, జితేందర్, శివ సింగ్, పట్టాభిరామ్, నవీన్ రెడ్డి, రాము, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల విరక్తి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ధ్వజం
- శేరిలింగంపల్లి ఆత్మీయ సమావేశానికి సన్నాహాలు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 22:** కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాలతో ప్రజలు సతమతం అవుతున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ధ్వజమెత్తారు. ఈ నెల 24వ తేదీన మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కొనసాగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సమావేశానికి సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షత వహించనున్నారని తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, ముఖ్య నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగెత్తిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఇది ఒక వేదిక కానుందని తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.పురుషోత్తం యాదవ్, వాలా హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కలిదిండి రోజా, పారునంది శ్రీకాంత్, గోపరాజు శ్రీనివాస్, కెయన్ రాములు, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, బాబుమోహన్ మల్లేష్, నియోజకవర్గ, డివిజన్ల నాయకులు, పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్, సీఐలకు మైనింగ్ ఏడి లేఖ





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని స్థానికుల సమాచారంతో రంగారెడ్డి జిల్లా మైనింగ్ ఏడి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు మైనింగ్ ఏడి లేఖ రాశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి సీవీఆర్ కాలేజ్ ఎదురుగా సర్వే నెంబర్ 313లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ మట్టి తరలిస్తున్నారు. హై టెన్షన్ విద్యుత్ స్తంభం కింద ప్రమాదాలు చోటు చేసుకునే విధంగా గోతులు తవ్వుతూ విద్యుత్ చట్టాలను విరుద్ధంగా పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. స్థానిక ప్రజల సమాచారం మేరకు మైనింగ్ అడిషనల్ డైరెక్టర్ నర్సిరెడ్డి ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ లకు వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం లేఖ రాశారు.

# పోలీసుల ప్రతిభకు గుర్తింపు: బాలానగర్ ఏసీపీ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం




**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** నేరాల నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అభినందించారు. శుక్రవారం జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. సేవలో నిబద్ధత, అంకితభావం ప్రదర్శించిన పోలీసులకు ఏసీపీ అవార్డులు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో మరింత ఉత్సాహం నింపుతాయన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేసేలా ప్రోత్సాహం కల్పిస్తాయని తెలిపారు.

**హోమ్‌గార్డులకు ప్రత్యేక గౌరవం:**

ఉత్తమ వృత్తి నైపుణ్యం కనబరిచిన బాలానగర్ పోలీస్‌స్టేషన్ హోమ్‌గార్డులు యాదప్ప, విక్రమ్‌లకు ఏసీపీ ప్రత్యేక అవార్డులు అందజేశారు. సమాజ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌కు హాజరైన వారిలో బాలానగర్ డివిజన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు నర్సింహా రాజు, మల్లేష్, శ్రీనివాసులు, నరసింహ పాల్గొన్నారు

# చందానగర్‌లో ఆర్బీవీఆర్ఆర్ జయంతి వేడుకలు

- రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహానికి
- పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 22:** పేద వర్గాలకు విద్యాభివృద్ధి కోసం రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఎనలేని కృషి చేశారని ఆర్బీవీఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ జాయింట్ సెక్రెటరీ మూగల రఘునందన్ రెడ్డి కొనియాడారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 156వ జయంతి వేడుకలు శుక్రవారం చందానగర్ లోని రెడ్డి కాలనీలో ఘనంగా జరిగాయి. విగ్రహ స్థాపకులు, రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ జాయింట్ సెక్రెటరీ మూగల రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. రఘునందన్ రెడ్డితో పాటు పలువురు రెడ్డి సంఘం నాయకులు, కాలనీ నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మూగల రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం పరిపాలనలో 14 ఏళ్ల పాటు హైదరాబాద్ కొత్వాల్ (పోలీస్ కమిషనర్) గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి గొప్ప పేరు ప్రతిష్టలు పొందారని అన్నారు. బాలికల విద్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి తన స్వంత నిధులతో పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పి హాస్టళ్లను కట్టించారని కొనియాడారు. బాలికలు చదువుకోవాలనే తపనతో కుల, మతాలకు అతీతంగా అనేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీకి రాజ బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ (టి.ఎస్.పి.ఎ.)గా నామకరణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బద్దం కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎం.నాగిరెడ్డి, రంగారెడ్డి, డి.నగేష్, రెడ్డి కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# తెలంగాణ సమాచార శాఖ నిర్వహించిన ఫోటో పోటీల్లో రాజేష్‌రెడ్డికి కన్సొలేషన్ బహుమతి

- విలక్షణమైన ఫోటోగ్రఫీ శైలితో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్న రాజేష్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 23 :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం, సమాచార, పౌర సంబంధాల శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో హైదరాబాద్‌కి చెందిన ప్రతిభావంతుడైన ఫోటోగ్రాఫర్ ఎన్. రాజేష్ రెడ్డి కన్సొలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. ఈ అవార్డును ఆయన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి చి. ప్రియాంక, ఐఏఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లలో సృజనాత్మకతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సమాచార, పౌర సంబంధాల శాఖ ఈ పోటీలను నిర్వహించింది. పోటీకి రాష్ట్రం నలుమూలల నుండి వందల సంఖ్యలో అద్భుతమైన ఫోటోలు వచ్చాయి. వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్లతో పాటు, ఔత్సాహికులు కూడా ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాజేష్ రెడ్డి తన విలక్షణమైన ఫోటోగ్రఫీ శైలితో న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్నారు. సాధారణ జీవితంలో కనిపించే అసాధారణ క్షణాలను ఆయన తన కెమెరాలో బంధించారు. ఈ మేరకు ఆయన తీసిన ఫోటోకు కన్సొలేషన్ ప్రైజ్ దక్కింది. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ నా అభిరుచని, దానికి ప్రభుత్వపరంగా గుర్తింపు లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది నాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. అవార్డు ప్రధానం అనంతరం శ్రీమతి ప్రియాంక మాట్లాడుతూ,




ఫోటోగ్రఫీ సమాజానికి ఒక ప్రతిబింబం వంటిదన్నారు. ఒక ఫోటో వేల పదాలకు సమానమన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం, వారికి ప్రోత్సాహం అందించడం మా శాఖ బాధ్యతని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తాం అని పేర్కొన్నారు. రాజేష్ రెడ్డితో పాటు, విజేతలుగా నిలిచిన ఇతర ఫోటోగ్రాఫర్లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాలశాఖలోని ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, ఇతర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. రాజేష్ రెడ్డికి పురస్కారం లభించడంతో ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# ఆపదలో అప్తమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ లో ఇటీవల ఆకస్మికంగా మరణించిన కోడూరు భాష కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. యాచారం మండలం చిన్నతూండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో 2000-2001లో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు భాష భార్య అనితకు రూ. 55వేలు శుక్రవారం అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి ఇన్నాళ్లు ఉన్న భాష ఇప్పుడు తమతో లేకపోవడం బాధాకరం అన్నారు. భాష కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. రానున్న కాలంలో ఆయన కుటుంబానికి, పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పాటు నందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల భాస్కర్ చారి, ఈసరి మహేందర్, గడ్డం నర్సింహ రెడ్డి, సామర్తి జగన్, అందె అమరేందర్ అనుమాండ్ల జగన్, ఎన్ రాజు, శ్యామల గణేష్, యెర్నాగి రాజు, బి. కృష్ణంరాజు, కటికపల్లి రాజు, కంకర్ల గణేష్, జక్కుల వెంకటేష్, పూజారి



యాదగిరి, చేగూరి అశోక్, అంతారం ప్రభాకర్ రెడ్డి, అర్థం స్వప్న, కొంపోజు పాండు, సామర్తి యాదగిరి, పోలిశెట్టి నరేష్, దొడ్డి రమేష్, బోడ రమేష్, కె. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్బీలో చిరంజీవి 70వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని కేపీహెచ్బీ కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, స్వయంకృషితో పద్మ విభూషణ్ స్థాయికి ఎదిగిన చిరంజీవి పలువురికి ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బండి రమేష్ చేతుల మీదుగా 150 మంది పేద, వికలాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ వేడుకలో మోటేపల్లి రమేష్, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, ఎల్.రాజా, ప్రవీణ్ కుమార్, నలినికాంత్, ఫణి కుమార్, శివ చౌదరి, కామినేని వాసు, రంగమోహన్, పి.యర్.నాయుడు, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రజలకు మంజీరా నీటి సరఫరాపై కలెక్టర్‌తో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష




**ఖైరతాబాద్ ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి)-** సంగారెడ్డి. ప్రజలకు మంజీరా నీటి సరఫరా పై కలెక్టర్‌తో జగ్గారెడ్డి ,నిర్మల సమీక్ష- ఫిల్టర్ బెడ్ నిర్వహణ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించాలని సూచన- ఆ రోజుల్లో మంజీరా వాటర్ స్కీంను తానే మంజూరు చేయించానన్న జగ్గారెడ్డి - సమీక్షలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు

## అల్వాల్‌లో ముగిసిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం ఈరోజుతో పరిసమాప్తమైనది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత మరియు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆలయ వంశపార్యం పర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చర్ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం పాల్గొనగా క్రతువు ఆచార్యులు విజయసారథి అర్చకులు రఘు పంతులు శీను పంతులు వంశీ పంతులు భక్తులు సురేందర్ రెడ్డి శివరామకృష్ణ రాము పాల్గొన్నారు

## బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను

# తెలంగాణకే రోల్ మోడల్‌గా మారుస్తా

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన
- నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ
- సింగూరును టూరిజం హబ్‌గా మారుస్తా
- కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 :** అందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలం బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలోని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం, మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పరిశీలించారు. వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు. తాటి పల్లి నుండి మక్తా కేసరం వరకు రెండు వరసల రోడ్డు నిర్మాణం కోసం 22 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసారు . గార్లపల్లి నుండి తక్కడపల్లి వరకు 17. 70 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం , సింగూరు బ్యాక్ వాటర్ ప్రాంతం లో నిర్మించనున్న రిసార్ట్ ప్రాంతాన్ని రవీందర్ రెడ్డి , మండల రెవిన్యూ అధికారులు , గ్రామస్థులతో కలసి పరిశీలించారు .సింగూరు ప్రాజెక్టు టూరిజం హబ్ గా అభివృద్ధి చెందితే ఎగువ ఉన్న గ్రామాలలో ని యువత కు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు . హైదరాబాద్ కు సమీపం లో అతిపెద్ద జలాశయం సింగూరు కు పర్యాటకులు విరివిగా వస్తారన్నారు . ఈ ప్రాంతం లో రవాణా సౌకర్యాలు పెరిగి భూములకు విలువ పెరుగుతుందన్నారు ప్రాజక్టు ఎగువ ఉన్న తక్కడపల్లి, గార్లపల్లి, చిల్లపల్లి , మక్తకేసారం, బేలూరు, కళ్లపల్లి , లౌనికాల్ , హస్నాబాద్, కోడూరు , మారడగా , ఇప్పడపల్లి , కార్చల్, ఇందూర్, సిరోర్, సింగీతం, తాటిపల్లి లాంటి ప్రాంతాలు అభివృద్ధి లోకి వస్తాయని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు .

**సింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్ గా మారుస్తా:** మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి ఆగస్టు 22 : త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హెూటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్ట్లలో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

**రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి:**

మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలో ని వివిధ గ్రామాలలో రూ. 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి. 2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో ఆదనపు తరగతి గదులు ప్రహారీ గోడ నిర్మాణం. 43 లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం 1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం. 34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం 1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం. 57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు, 37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం 42 కోట్లతో తాటిపల్లి-మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం, 17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు





## తమ్ముడిపై కత్తితో దాడి చేసిన అన్న





**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** తమ్ముడిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన పటాన్ చెరు నియోజకవర్గంలో జరిగింది. పఠాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని రుద్రారం గ్రామంలో నివాసం ఉంటున్న షేక్ బాబాకు, ఇస్నాపూర్‌లో ఉంటున్న అన్న షేక్ మదర్ కు ఫోన్ చేసి దుర్భాషలాడాడు దీంతో ఆగ్రహానికి గురైన మదర్, రుద్రారంలోని తమ్ముడు షేక్ బాబా ఇంటికి వెళ్లి ఆయనపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి మదర్ ను అడ్డుకున్నారు. తీవ్రంగా గాయపడిన షేక్ బాబాను మొదట ఇస్నాపూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో పటాన్ చెరులోని ఆమేథా ఆసుపత్రికి మార్చారు. వైద్యుల వివరాల ప్రకారం బాబా పరిస్థితి నిలకడగా ఉంది. ఈ సంఘటనపై షేక్ బాబా కుటుంబ సభ్యులు పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, 118(1) 352 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేపీహెచ్‌బీలో దొంగతనం యత్నం

### ఐటీ ఉద్యోగి సుధీర్‌కుమార్ అనుమానితుడిగా గుర్తింపు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** కేపీహెచ్‌బీ కాలనీలోని రామ్ నరేష్ నగర్‌లో శుక్రవారం ఉదయం జరిగిన దొంగతనం యత్నం స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. స్థానిక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వికాస్ రెడ్డి ఇంట్లో నివసిస్తున్న ఆయన అమ్మమ్మ మణమ్మ (84) ఉదయం 7 గంటల సమయంలో పనులు చేసుకుంటుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం.. సుమారు 25 ఏళ్ల వయసున్న ఓ యువకుడు ఇంట్లోకి రహస్యంగా ప్రవేశించి, పడకగది తలుపు వెనుక దాక్కున్నాడు. 10,15 నిమిషాల పాటు వృద్ధురాలి వద్ద విలువైన వస్తువులు దొంగిలించడానికి సరైన సమయం కోసం వేచి చూశాడు. అయితే, బామ్మ గమనించి కేకలు వేయడంతో దుండగుడు ఆమెను తోసివేసి పారిపోయాడు. అతని వద్ద చిన్న కూరగాయల కత్తి, తల, చేతులు కప్పుకోవడానికి ప్లాస్టిక్ కవర్ ఉన్నట్లు తెలిసింది. దుండగుడు పారిపోయేందుకు వీధి చివర బజాజ్ పల్సర్ బైక్ (నంబరు టీఎస్16ఈ7026) పార్క్ చేసినట్లు పొరుగువారు గమనించారు. పట్టుకునే ప్రయత్నం విఫలమైంది. ఈ ఘటనపై వికాస్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా విచారణ జరిపి, ఐటీ ఉద్యోగి సుధీర్ కుమార్ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు.

## పోలీసు అధికారుల ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 :** పోలీసు అకాడమీలో రాష్ట్ర మహిళా సిబ్బంది కి మూడు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




# చిరంజీవి నేటి యువతకు ఆదర్శం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్
- కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్స్‌లో ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్స్‌లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రమేష్, అభిమానుల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, చిరంజీవి స్వయంకృషితో, తనదైన నటనతో సినీ రంగంలో పద్మ విభూషణ్ స్థాయికి ఎదిగారని కొనియాడారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించి ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. అలాగే, యువతలోని ప్రతిభను గుర్తించి వారికి అవకాశాలను కల్పించడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. చిరంజీవి స్థాపించిన బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలతో ఎంతోమందికి ప్రాణదానం, కంటిచూపు కల్పించడం సమాజానికి ఆయన చేస్తున్న సేవలకు నిదర్శనమని రమేష్ అన్నారు. ఇలాంటి సేవా గుణం, కృషి యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాజు, గాలి బాలాజీ, లక్ష్మయ్య, పట్లోళ్ల నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, నరసింహారావు, ఫణి కుమార్, బచ్చు మళ్ళీ, పీఆర్ నాయుడు, శివ చౌదరి, కామినేని వాసు, పిడికిటి గోపాల్ చౌదరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక దేవాలయ బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై.. సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో



ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## పద్మశాలి బిడ్డ రుద్ర వికాస్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- రామంతపూర్ పద్మశాలి సంఘం
- కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పద్మశాలి సంఘం





**ఉప్పల్ -నవభూమి:** పద్మశాలి బిడ్డ రుద్ర వికాస్ విద్యుత్ షాకు గురై మరణించిన నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం రామంతపూర్ పద్మశాలి సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత నాలుగు రోజుల కిందట కృష్ణాష్టమి సందర్భంగా రామంతపూర్ ఊరేగింపులో విద్యుత్ షాకు గురైన పద్మశాలి బిడ్డ, రుద్ర వికాస్ (39)మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి రామంతపూర్ పద్మశాలి సంఘం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ పద్మశాలి సంఘం ముక్తకంఠంతో నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి ఇద్దరూ చిన్న పిల్లలు ఉన్నారు. కనుక ప్రత్యామ్నాయ పరిస్థితులలో ప్రభుత్వాన్ని కోరుతూ కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రామంతపూర్ పద్మశాలి సంఘం కోరడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సిరిశాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగరిబాలచంద్రయ్య, సంయుక్త కార్యదర్శి గజం మురళి,కార్య నిర్వాహక సభ్యులు సంఘం వేణు, కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి, ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సిములు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రైవేట్ పాఠశాలల చైర్మన్ పివి రామనర్సయ్య, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, వనం యాదగిరి, దేవస్థాన కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, ఫౌండర్,సకినాల కృష్ణ ఫౌండర్, దాసు సురేష్, రాపోలు బిక్షమయ్య, చెడుదీపి గోపి, తదితరులు పాల్గొని వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా కోరారు.

# గౌతమ్ నగర్ డివిజన్‌లో ఆర్‌సిసి పైపులైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సునీతా రాము యాదవ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అన్నపూర్ణ సొసైటీ శివగంగా, రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ నుంచి వచ్చే మురుగు నీటితో పాటు వర్షాకాలంలో వర్షపు నీరు పొంగిపొర్లి కాలనీలను ముంచేస్తుంది ఈ సమస్య పరిష్కారానికి ఆర్సీసీ పైపుల నిర్మాణ పనులను చేపట్టామని స్థానికుల విజ్ఞప్తి మేరకు ఈ పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి, నాయకులు మేకల రాము యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరు అనిల్ బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు

# కానాజిగూడ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాను

### కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** కానాజిగూడ ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కానాజిగూడ 2.3 సిఆర్ మెయిన్ రోడ్డు కల్వర్టు పనులను అధికారులతో కలసి పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ పనులన్నీ కూడా పూర్తి చేసి ప్రజల రవాణాకు అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. కార్యక్రమాల లో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ తో పాటు అధికారులు నవీన్‌ప్రశాంతి, ఏ ప్రశాంతి మోసిన్, విజయ శేఖర్ ,జెడి నార్సింగ్, జామధర్, జనార్ధన్, మున్యా నాయక్,రాజు నాయక్ పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని రోడ్డుకు అంతరాయం గా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించిన ఉద్యాన శాఖ అధికారిని ప్రవీణ మరియు సిబ్బంది అల్వాల్ లోని కొత్తచెరువు నిమజ్జనం కొరకు వెళ్లే దారి లోని కొమ్మలను తొలగించారు

# కేంద్రం కొత్త బిల్లు.. ప్రజాస్వామ్యానికి ప్రమాదమా ?

- 30 రోజుల అరెస్ట్‌తో పదవి కోల్పోవాలి
- ప్రతిపక్షాలపై బీజేపీ సూపర్ ఆయుధమా ?
- కేంద్రం ప్లాన్ చేసిన పెద్ద గేమ్ చేంజర్
- ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్ర అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింధం శ్రీకాంత్ ఫైర్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** పార్లమెంట్‌లో తాజాగా ప్రవేశపెట్టిన 30 రోజులు అరెస్ట్ అయితే ప్రజాప్రతినిధి రాజ్యాంగ పదవి నుంచి తొలగింపు బిల్లు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లుపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, న్యాయవాది సింధం శ్రీకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందన్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే, ప్రతిపక్ష నేతల గొంతు నొక్కడానికి ఇది మాస్టర్ ప్లాన్ అవుతుందని విమర్శించారు. తప్పుడు కేసులు పెట్టి, అరెస్ట్ చేసి, పదవి నుంచి బహిష్కరించే కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని శ్రీకాంత్ మండిపడ్డారు.

**బీజేపీ ప్లాన్ ఏంటి ?**

నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ బిల్లుతో కేంద్రం రెండు లక్ష్యాలను సాధించాలనుకుంటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకటి ప్రతిపక్షాలపై దాడి. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన నేతలను లా సాయంతో అర్హత కోల్పోయేలా చేయడం. రెండు.. దర్యాప్తు సంస్థలతో రాజకీయ టార్గెట్. ఈడీ, ఐటీ, సీబీఐ వంటి సంస్థలను పావులుగా మార్చి ఎవరినైనా కస్టడీలో పెట్టడం.

**బిఆర్ఎస్ నేత శ్రీకాంత్ మాటల్లో...**


బీఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం 15 రోజులు కస్టడీకి వీలుందన్నారు. 30 రోజులు అరెస్ట్ చేయడం పెద్ద పని కాదని, ఈ బిల్లు వస్తే ఏ రాష్ట్ర నేతనైనా సులువుగా తొలగించవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష శాసనసభ్యులు, ఎంపీలు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీ నేతలు ఈ బిల్లుతో పెద్ద ప్రమాదంలో పడతారని ఆయన తెలిపారు. రాష్ట్రాల హక్కులు, ప్రజాస్వామ్య స్వరాలు నశించిపోతాయని హెచ్చరిస్తున్నారు. కేంద్రం బలవంతపు చట్టాల దారిలో నడుస్తోందని, ఇది కేవలం చట్టం కాదు.. ప్రజాస్వామ్యను బొందపెట్టే కుట్రపూరితమైన ఆలోచనలని విమర్శించారు.

**ఈ సమయంలోనే ఎందుకు ?**

రాబోయే ఎన్నికల ముందు బీజేపీ ఈ బిల్లును ప్రవేశపెట్టడం వెనుక రాజకీయ లెక్కలున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలను బలహీనపరచి, భయభ్రాంతులకు గురిచేయడం లక్ష్యం అని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ బిల్లు చట్టం అయితే, కేంద్రానికి విస్తృత అధికారం వస్తుంది. ఏ నేతనైనా టార్గెట్ చేసి, దర్యాప్తు సంస్థల సాయంతో పదవి నుంచి దించేయడం సులభం అవుతుందన్నారు. ప్రతిపక్షాలు ఇప్పటికే భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతుందని హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇది కేవలం బిల్లు కాదు, కేంద్రం ప్లాన్ చేసిన పెద్ద గేమ్ చేంజర్ గా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

# క్రికెట్ బ్యాట్ కోసం బాలిక హత్య.. రాష్ట్రంలో కలకలం !

- పదేళ్ల సహస్ర హత్య మిస్టరీ వీడింది
- తమ్ముడి స్నేహితుడే హంతకుడు







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** కూకట్ పల్లి ప్రాంతంలో 12 ఏళ్ల బాలిక సహస్రపై జరిగిన దారుణ హత్య కేసు మిస్టరీ వీడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కుదిపేసిన ఈ కేసులో ఊహించని అంశాలు బయటపడ్డాయి. క్రికెట్ బ్యాట్ కోసం ఈ ఘోరమైన హత్య జరిగింది అని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... సహస్ర తమ్ముడి స్నేహితుడు, అదే అపార్ట్‌మెంట్‌లో నివసించే 14 ఏళ్ల బాలుడు (10వ తరగతి విద్యార్థి) ఈ నేరానికి పాల్పడ్డాడని విచారణలో బయటపడినట్లు సమాచారం. బాలుడు సహస్ర తమ్ముడి వద్ద ఉన్న ఎంఆర్ఎఫ్ క్రికెట్ బ్యాట్ అడిగాడు. ఇవ్వలేదనే కక్షతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. స్కూల్ టైమ్‌లో సహస్ర ఇంటికి వెళ్లి బ్యాట్ దొంగతనం చేయాలనుకున్నాడు. అయితే, అడ్డొస్తే చంపేయాలనే ఉన్మాద ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకున్నాడు.

**సినిమా స్టోరీలా ప్లాన్ చేసిన హత్య..**

ఈ నేరం కోసం బాలుడు పక్కా స్క్రిప్ట్ ఓ పేపర్ పై రాసుకున్నాడు. ఆ ఇంగ్లీష్ నోట్స్‌లో ఇలా ఉంది:

దొంగతనం కోసం ఇంటిలోకి ఎలా వెళ్లాలి ?

తాళం ఉంటే పగల గొట్టాలి.

హుండీ పగల గొట్టి డబ్బులు ఎలా తీసుకోవాలి ?

దొంగతనం తర్వాత ఎలా తప్పించుకోవాలి ?

అవసరమైతే కత్తితో దాడి చేయాలి.

ఆధారాలు లేకుండా ఇంట్లో గ్యాస్ లీక్ చేసి పేల్చేయాలి.

పోలీసుల వివరాల ప్రకారం, బాలుడు ఈ ప్లాన్ ప్రకారమే సహస్ర ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో 80 వేల రూపాయలు దొంగిలించి పారిపోతుండగా సహస్ర తనను చూసింది. తన నేరం బయటపడుతుందని భావించిన నిందితుడు ఆమె గొంతు పిసికాడు. చనిపోయిందా లేదా అనే అనుమానం తో కత్తితో గొంతు కోశాడు. అంతటితో ఆగకుండా పొట్ట, గొంతు భాగంలో విచక్షణారహితంగా 20 వరకు కత్తిపోట్లు పొడిచి దారుణంగా హతమార్చాడు.

**పోలీస్ అధికారుల వివరణ...**

సహస్ర ఫ్యామిలీ నివసించే అపార్ట్‌మెంట్‌లో సీసీ కెమెరాలు లేకపోవటంతో కేసును చేదించడం పోలీసులకు సవాల్‌గా మారింది. అయితే బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేష్ కుమార్, కూకట్పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో ఐదు బృందాలు పని చేసి నిందితుడిని పట్టుకున్నారు. కత్తి, రక్తపు బట్టలు స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్‌కు పంపించారు. కాగా రాష్ట్రాన్ని కుదిపేసిన ఈ హత్య కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నాం. త్వరలోనే పత్రిక సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం అని కూకట్పల్లి సీఐ కె.వి. సుబ్బారావు తెలిపారు.

# కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్‌కు ఆహ్వానం అందజేసిన గాజులరామారం శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్- ఆగస్టు 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేన గుప్తా, నర్సింహ రెడ్డి, శ్రీరాములు, యాదగిరి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# బాలానగర్‌లో మార్వాడీ గో బ్యాక్ నిరసన

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, పలువురిని అరెస్టు చేసిన పోలీసులు




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** స్థానిక వ్యాపారవర్గాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య బాలానగర్‌లో శుక్రవారం ఉద్రిక్తత చెలరేగింది. మార్వారీ గో–బ్యాక్ నినాదాలతో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వ్యాపారులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అనేక ప్రాంతాల్లోని పలు వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. సంఘం అధ్యక్షుడు సిద్ధిరాములు నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీకి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. అనూహ్య పరిణామాలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి. ముందస్తు చర్యగా ఎ.శంకర్, గోగికర్ బాల్‌రాజ్, బి.శేఖర్, టి.జయకుమార్, పి.బాలకృష్ణ, ఆర్.వెంకటేష్, డి.శివరాం ప్రసాద్ సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మార్వారీ వ్యాపారుల ఆధిపత్యానికి ప్రతిస్పందనగా ఈ నిరసన చేపట్టినట్లు ఆర్య వైశ్య సంఘం బాలానగర్ ప్రతినిధి యెర్రామ్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక వ్యాపారాల రక్షణ కోసం తెలంగాణేతరులు రాష్ట్రంలో భూములు కొనుగోలు చేయకుండా చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా గుజరాతీ, రాజస్థానీ వ్యాపారులవద్ద నుండి వస్తువులు కొనద్దని, వారికి సహకరించవద్దని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మేము ప్రతి మార్వారీని వెళ్ళిపోమని చెప్పడం లేదు అని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. చిన్న వ్యాపారుల ఖాతాలో వనరుల దోపిడీని మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. 5 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో బయటి రాష్ట్రాల వ్యాపారులకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారతి నగర్‌లో మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక శ్రావణ మాస పూజలు





**అల్వాల్,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** శ్రీ మహాలక్ష్మి దేవాలయం భారతీ నగర్ అల్వాల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. శ్రావణ చివరి శుక్రవారం పురస్కరించుకొని మమత రెడ్డి అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు ఆలయ కమిటీ వారు సాదరంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో ఆలయం కమిటీ సూర్య ప్రకాష్ రెడ్డి సుబ్రహ్మణ్యం కమిటీ మెంబర్లు పాల్గొనగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# కేటీఆర్ రాజకీయ పరిపక్వత లేని వ్యక్తి..కాంగ్రెస్

## చిల్లర పార్టీ కాదు: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**ఖైరతాబాద్ , 22 ఆగస్టు (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్‌ను "చిల్లర పార్టీ"గా సంబోధించిన కేటీఆర్ వ్యాఖ్యలపై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ ఇచ్చిన పార్టీని అవమానించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చాక మీ కుటుంబం సోనియా గాంధీని కలవడానికి వెళ్లినప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా అనిపించలేదా అని కేటీఆర్‌ను నిలదీశారు. "ఆ సమయంలో మీ కుటుంబం వెలిగిపోడానికి కారణం కాంగ్రెస్ కాదా? ఇప్పుడు అవమానకరంగా మాట్లాడటమేంటి?" అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, కాంగ్రెస్‌పై వ్యాఖ్యలుజగ్గారెడ్డి మాట్లాడుతూ, "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేటీఆర్, నువ్వు అమెరికాలో జీతం మీద బతికే వాడివి. నీ కుటుంబం ఏం చేసి బతికేది చెప్పు. వంద కోట్ల ప్రజలకు స్వాతంత్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను థర్డ్ క్లాస్ పార్టీ అంటావా? కేటీఆర్, కాంగ్రెస్ అంటే ఏమిటో నీ నాన్న కేసీఆర్‌ను అడిగి తెలుసుకో! "అనిధ్వజమెత్తారు.అలాగే, "సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చింది అని సభల్లో స్వయంగా కేసీఆర్ చెప్పాడు. ఇప్పుడు అదే పార్టీని చిల్లర అని పిలవడం ద్రోహం కాదా? కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే, కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ కదా. ఆ థర్డ్ క్లాస్ నుండే నువ్వు రాజకీయ నాయకుడివయ్యావు కదా!" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వంఇండియా కూటమి తరఫున మాజీ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడాన్ని జగ్గారెడ్డి గుర్తుచేశారు. "తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి, కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం కేటీఆర్ చిన్నతనం. తెలంగాణ ప్రజల గౌరవాన్ని కాపాడే సమయంలో మీరు రాజకీయ లాభనష్టాలు లెక్కపెడుతున్నారా?" అని నిలదీశారు. కేటీఆర్ రాజకీయ పరిపక్వతపై తీవ్ర విమర్శలు "పదేళ్లుగా మంత్రిగా ఉన్నా, కేటీఆర్‌కు ఇంకా రాజకీయ పరిపక్వత రాలేదు. అందుకే మాటకు దొర్లుతున్నాడు. కేటీఆర్ తాత, నానమ్మ బతికి ఉంటే, ఈ రోజుకి నిన్ను పిలిచి చెంప మీద కొట్టేవారు. నీకు త్యాగాల విలువ తెలియదు. వీళ్లు అందరూ డ్రామా ఆర్టిస్టులే" అని జగ్గారెడ్డి విమర్శించారు.అలాగే, "కేటీఆర్ తొందరపడి మాట్లాడి కిషన్ రెడ్డిలాంటి బీజేపీ నేతలకు రాజకీయ లాభం కలిగించాడు. కాంగ్రెస్‌ను తిడుతూ నీ కుటుంబానికి కీడు చేసుకుంటున్నావు" అని హెచ్చరించారు.కేసీఆర్ %-% కేటీఆర్ రాజకీయాలపై కౌంటర్. జగ్గారెడ్డి మాట్లాడుతూ, "కేటీఆర్, నీ కుటుంబం సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిసినప్పుడు కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అనిపించలేదా? ఇప్పుడు ప్రయోజనాల కోసం మాటలు మార్చుకుంటున్నారా? తెలంగాణ ప్రజలకు బెనిఫిట్ ఏమీ రాలేదు, కానీ కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్లు సంపాదించింది. ఇదేనా మీ త్యాగం?" అని ప్రశ్నించారు. యూరియా కొరత, రైతుల సమస్యలపై ఘాటు వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా యూరియా ఎరువుల కొరతపై మాట్లాడుతూ, "యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. వేల కోట్లు రైతులకు ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నా, ఎరువులు ఇవ్వకుండా కాంగ్రెస్‌ను బదనం చేయాలని బీజేపీ, బి ఆర్ ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయి" అని ఆరోపించారు.రైతుల ముసుగులో బీజేపీ,.బి ఆర్ ఎస్ కార్యకర్తలు వస్తున్నారు. రైతులు జాగ్రత్తగా ఉండాలి. బీజేపీ–బి ఆర్ ఎస్ కుతంత్రాలకు బలి కావొద్దు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల యూరియా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కేంద్రం దగ్గర నిరంతరం ఒత్తిడి చేస్తున్నారు" అని తెలిపారు. సెక్రటేరియట్ సమీక్షపై స్పష్టంసంగారెడ్డి మంజీరా నీటి సమస్యపై సచివాలయంలో నిర్వహించిన సమీక్షపై బి ఆర్ ఎస్చే స్తున్న ఆరోపణలను జగ్గారెడ్డి ఖండించారు. "నేను సచివాలయంలో దందాల కోసం సమీక్ష చేయలేదు. ప్రజల ప్రయోజనాల కోసం చేశాను, అవసరమైతే మళ్లీ చేస్తాను. సంగారెడ్డి ప్రజల నీటి కోసం కృషి చేస్తే తప్పా?" అని ప్రశ్నించారు.అదే సమయంలో, "బిఆర్ఎస్. లెక్కలు, దందాలు వేరే. కానీ నా పని ప్రజల కోసం. ఈ సంగతిని తెలంగాణ ప్రజలు గమనించాలి" అని హెచ్చరించారు.జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యల సారాంశం జగ్గారెడ్డి చేసిన విమర్శలు కేటీఆర్ వ్యక్తిత్వం, కేసీఆర్ కుటుంబం, బీజేపీ కుట్రలు, కాంగ్రెస్ అవమానంపై ప్రధానంగా కేంద్రీకృతమయ్యాయి. కేటీఆర్‌ను "రాజకీయ పరిపక్వత లేనినేత"గా, బాధ్యతా రాహిత్యంగా మాట్లాడే వ్యక్తి"గా అభివర్ణిస్తూ, సోనియా గాంధీ, కాంగ్రెస్ పట్ల చూపిన కృతజ్ఞతను మరిచిపోయారని తీవ్రంగా విమర్శించారు.మీ ఈ కంటెంట్ ఇప్పుడు పూర్తి స్థాయి ప్రింట్ మీడియా లేదా డిజిటల్ న్యూస్ ఆర్టికల్ శైలిలో ఉంది. జగ్గారెడ్డి చేసిన ప్రతీ ముఖ్య వ్యాఖ్య, కౌంటర్, వ్యంగ్యం ఏదీ మిస్ కాలేదు. మీరు కోరుకుంటే, దీన్ని మరింత టీవీ న్యూస్ బులెటిన్ స్క్రిప్ట్ స్టైల్‌లో, పంచ్‌లను మరింత హైలైట్ చేస్తూ, యాంకర్ డెలివరీ టోన్‌లో కూడా తయారు చేయగలను.అలా చేస్తే, ఇది ఘాటు టోన్‌లో మరింత బలంగా వినిపిస్తుంది.మీరు ఆ వెర్షన్ కూడా కావాలనుకుంటున్నారా?కేటీఆర్‌పై జగ్గారెడ్డి ధాటిగా: "రాజకీయ పరిపక్వత లేని నేత%ో% కాంగ్రెస్ చిల్లర పార్టీ కాదు! "హైదరాబాద్: కాంగ్రెస్‌ను "చిల్లర పార్టీ"గా సంబోధించిన కేటీఆర్ వ్యాఖ్యలపై సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ ఇచ్చిన పార్టీని అవమానించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చాక మీ కుటుంబం సోనియా గాంధీని కలవడానికి వెళ్లినప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా అనిపించలేదా అని కేటీఆర్‌ను నిలదీశారు. "ఆ సమయంలో మీ కుటుంబం వెలిగిపోడానికి కారణం కాంగ్రెస్ కాదా? ఇప్పుడు అవమానకరంగా మాట్లాడటమేంటి?" అని ప్రశ్నించారు. సోనియా గాంధీ, కాంగ్రెస్‌పై వ్యాఖ్యలుజగ్గారెడ్డి మాట్లాడుతూ, "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేటీఆర్, నువ్వు అమెరికాలో జీతం మీద బతికే వాడివి. నీ కుటుంబం ఏం చేసి బతికేది చెప్పు. వంద కోట్ల ప్రజలకు స్వాతంత్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను థర్డ్ క్లాస్ పార్టీ అంటావా? కేటీఆర్, కాంగ్రెస్ అంటే ఏమిటో నీ నాన్న కేసీఆర్‌ను అడిగి తెలుసుకో!" అనిధ్వజమెత్తారు.అలాగే, "సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఇచ్చింది అని సభల్లో స్వయంగా కేసీఆర్ చెప్పాడు. ఇప్పుడు అదే పార్టీని చిల్లర అని పిలవడం ద్రోహం కాదా? కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే, కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ కదా. ఆ థర్డ్ క్లాస్ నుండే నువ్వు రాజకీయ నాయకుడివయ్యావు కదా!" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

## తూంకుంట మున్సిపల్ కమీషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి



**శామీర్‌పేట, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి) :** వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక సర్వం సిద్ధం చేయడం జరిగిందని తూంకుంట మున్సిపల్ కమీషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి తెలిపారు. శుక్రవారం తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవ నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, వైద్య, ఆరోగ్య అధికారులు, మున్సిపాలిటీ అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శామీర్‌పేట పెద్ద చెరువు, పురపాలక సంఘ పరిధిలోని వివిధ చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయడం పై ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి తెలిపారు. ఈ సమీక్షా సమావేశం అనంతరం అన్ని విభాగాల అధికారులు శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద క్రేన్లు, బారికేడ్లు, లైటింగ్, అవసరమైన ఏర్పాట్లు చేయడం పై%యి% పలువురు అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ బి.మధుసూదన్, శామీర్‌పేట ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ రాజీవ్ కుమార్ సింగ్, ఎలక్ట్రికల్ ఏఈ జె.రాఘవేంద్ర, శామీర్‌పేట మెడికల్ ఆఫీసర్ విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత విరాజుల్లుతుందని అల్వాల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం అల్వాల్ పట్టణ పరిధి ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు శ్రీ మురళీకృష్ణ ఎంక్లేవ్, ఫేజ్ 2 లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాస చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేషాలంకరణ, ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై లలిత సహస్రనామాల పారాయణం, కుంకుమ పూజ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దాతలు బోనగిరి గోవర్ధన్ సహకారంతో అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సిరిపురం ఆనంద్ బాబు, ఉప్పల రాంబాబు, అమర శ్రీనివాస్, పొద్దుటూరి నాగేశ్వరరావు, దేచు గంగాధర్, వేణుగోపాల్, గంగ రంగం, జి జగ్గయ్య, మందమూల వీరేశం, బచ్చు చంద్రశేఖర్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు, దాతలు, భారీ సంఖ్యలో మహిళలు, స్థానిక భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు పలు సమస్యలపై 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

## తల్లాడ లైన్స్ క్లబ్‌లో గొల్లగూడెంలో ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్, నిర్ధారణ పరీక్షలు

**తల్లాడ, నవభూమి, ఆగష్టు 22:** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం నాడు ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్, నిర్ధారణ పరీక్షలు 65 మందికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గొల్లగూడెం నందు ఉచిత పరీక్షలు చేయించుకున్న వారిలో ఇద్దరికీ బిపి, షుగర్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ లోకి వెళ్లి పరీక్ష చేయించుకొని మందులు వాడాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి సభ్యులు గుడిపల్లి బాలకృష్ణ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం

- హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు
- హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు
- ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం: పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 22 :** సోమశిల, నల్లమల, అమరగిరి ఐలాండ్, ఈగలపెంట ప్రాంతాల్లో వెల్‌నెస్ %ఆ% స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన రూ.68.10 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్ కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల మన పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల విఐపీ ఘాట్ %-% బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ%౯% పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్ట్ లు చేపడుతోంది. టూరిజం అభివృద్ధికి తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైంది. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తాం. తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం. అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉంది. ఏడాది లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నాం. కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల పర్యాటకుల సందర్శన మరింత పెరగనుంది. నల్లమల్ల అడవుల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమశిల– సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, తెలంగాణలో పర్యాటకంలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నల్లమల సర్క్యూట్ అభివృద్ధితో ఈ ప్రాంతం పర్యాటక హబ్ గా మారుతుందని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఏమేమి పనులు చేపట్టనున్నారంటే అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ – రూ. 45.84 కోట్లు యోగా డెక్, పావిలియన్, స్పా ఏరియా, కాటేజీలు, సిబ్బంది వసతి, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ అవుట్‌డోర్ యాక్టివిటీస్, వ్యూయింగ్ డెక్, స్టోర్ రూమ్, జెట్టీ, ధ్యానాలయం, గార్డెనింగ్, , నీటి పారుదల %ఆ% ఎలక్ట్రికల్ పనులు. సోమశిల విఐపీ ఘాట్ – రూ. 1.60 కోట్లు, బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులు

# యూరియా కొరత నుండి రైతులను కాపాడండి

- రూల్ అప్ రిజర్వేషన్‌లను అమలు చేయండి
- వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదేశం




**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22 :** రాష్ట్రంలో యూరియా కొరత నుండి రైతుల ను కాపాడాలని రాష్ట్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అదేశించారు. శుక్రవారంనాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం లో కమిషనర్ గోపి,ఇతర ఉన్నాతాధికారులతో పాటు జిల్లా వ్యవసాయ శాఖ,పశు సంవర్ధన,సహకార శాఖ డిసిఒ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా కృతిమ కొరత సృష్టించ కుండా చర్యలు తీసుకోవాలన్నారు.డిడి లు కట్టి లారీలను బుక్ చేసి యూరియాను రైతులకు సరఫరా చేయాలని సహకార సంఘాల డిసిఒ లను ఆదేశించారు. ఉద్యోగుల నియమాకాలు, బదిలీలు, ప్రమోషన్ లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లను పాటించకపోతే ఎంతటి వారి నైన ఉపేక్షించమని చెప్పారు.పంటల భీమ పధకాన్ని అమలు చేయాలని, కౌలు రైతులను గుర్తించాలని,నకిలీ విత్తనాలను అరికట్టాలని అదేశించారు. అదిలాబాద్ తదితర జిల్లాల్లో అడవి పందుల,కోతుల బెడదను అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ఆత్మ హత్యల పై త్రిమెన్ కమిటి విచారణ చేయడం లేదని,రైతు భీమా క్లైయిమ్ లను త్వరగతిన పరిష్కరించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ ఉద్యోగుల నియమాకాలు,బదిలీలు, ప్రమోషన్ లలో ఎస్సీ ఎస్టీ లకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటమన్నారు. ములుగు జిల్లాలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించామన్నారు.సన్న వడ్లకు 500 బొనస్ ను సకాలంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, రామ్ బాబు నాయక్, వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ లు విజయ్,నాగేశ్వరరావు, కమిషన్ డిడి శరణ్ దాస్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పశు సంవర్ధక శాఖ,సహకార శాఖ ఉన్నాతాధికారుల పాల్గొన్నారు

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

- మాల బస్తీలో రూ.92 లక్షలతో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు
- పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ మాల బస్తిలో రూ.92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్,లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగులా అనిల్, బూత్కూరు మదన్ గౌడ్,కిషోర్,సంగీవ, రవి, నర్సింగరావు, వేణు, పద్మారావు, దశరత్, బాబు, నవీన్, కుమార్, శ్రీను, ప్రశాంత్, బాలు వర్ధన్,కన్ని నయీం. భాయ్, రియాజ్, అతీఫ్, వహీద్, ఆసిఫ్, జాఫర్,ఈహ్వార్,జంగయ్య,ఎల్.నవీన్,కిషోర్,తదితరులు పాల్గొన్నారు

# అభిమానుల మధ్య బందె రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థులకు అన్నదానం
- మానవత్వం చాటుకున్న బీఆర్ఆర్ యువసేన అభిమానులు






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండలం కురుమిద్ద తాజా మాజీ వార్డు సభ్యులు బందె రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు, పలువురు నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బందె రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం సమీపంలోని వినోబానగర్ స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థుల ఉచిత వసతి గృహంలో ఆయన అభిమానులు పంది శ్రీనివాస్, గోపలి మహేందర్, గోపలి శివ, కందుకూరు నాగేష్, తరంగ్, వంశీ, తదితరులు ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంధ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న బందె రాజేందర్ రెడ్డి ఆయుష్, ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. జననేతగా, జనం మెచ్చిన నేతగా కురుమిద్ద గ్రామానికి పెద్ద దిక్కుగా ఉంటూ, ప్రజా సంక్షేమానికి ఆయన చూపుతున్న కార్యదక్షిత ఆదర్శనీయమని ప్రశంసించారు. రాజేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఆపద వచ్చినా క్షణాల్లో వారికి అండగా నిలబడే గొప్ప నాయకులు రాజేందర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు మరింతగా సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని, రాబోయే రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. బందె రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తన అభిమానులు అంధ విద్యార్థులకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకోవడం అభినందనీయమని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ చైర్మన్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఇంఛార్జి ధనరాజ్, శ్రావణ్, అభిమానులు పంది శ్రీనివాస్, గోపలి మహేందర్, శివ, కందుకూరు నాగేష్, తరంగ్, వంశీ, అంధ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అంకిత భావంతో విద్యను అభ్యసించాలి

- ప్రొఫెసర్ వి. కామాక్షి ప్రసాద్




**మేడ్చల్, - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** నాలుగేళ్లు కష్టపడి చదివితే 40 ఏండ్లు తిరపడతారని జేఎన్టీయూహెచ్ సీనియర్ ప్రొఫెసర్ వి కామాక్షి ప్రసాద్ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడ లోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇగనిట్ 2025 పేరుతో ఫస్ట్ ఇయర్ బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ సీనియర్ ప్రొఫెసర్ కామాక్షి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులుక్రమశిక్షణతోఅంకితభావత విద్యను అభ్యసించాలనిసూచించారు. బలమైన విద్య పునాది, భవిష్యత్తు వృత్తులను తీర్చిదిద్దడంలో వెలుగులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాల ప్రాముఖ్యతను వివరించారు. వాయింట్ హెచ్ఆర్ శశాంక్ వాలాల మాట్లాడుతూ పరిశ్రమ అంచనాలు, ఉద్యోగ నైపుణ్యాలు, నిరంతర అధ్యయనం ప్రాముఖ్యతపై విద్యార్థులకు సూచనలు అందజేశారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల సెక్రటరీ టీవీ రెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పి బాలారెడ్డి, సెక్రటరీ టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ టి సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ టి అనురాగ్ రెడ్డి, పి ఆర్ ఓ ఎం రవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ హిల్స్‌లో రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన

### మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** మచ్చ బొల్లారం డివిజన్ హై టెన్షన్ రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలు వల్ల దెబ్బతిన్న రోడ్లు గుంతలను మరమ్మతు పనులను పర్యవేక్షించిన అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అధికారులు గుంతలుగా ఏర్పడి రాకపోక లకు ఇబ్బందికరంగా మారడం చేత మరమ్మతు పనులను చేశారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ కొండల్ రెడ్డి దేవేందర్ వివి రావు తదితరులు పాల్గొన్నారు


## కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్న మాజీ చైర్ పర్సన్: పావని జంగయ్య యాదవ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)-** రోజు త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినశ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజి నగర్ కాలనిలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించం అని శ్రీ కృష్ణుని అశీసులు అందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కాలని వాసులు శ్రీ కృష్ణ భక్తులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయం షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం షెడ్ నిర్మాణశంకుస్థాపనపూజాకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల తొ బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు ఈ కార్యక్రమంలో హరి చిన్నస్వామి వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ధనలక్ష్మి జువెలర్ వన్ గోల్డ్ షాపులోచోరీ

## బంగారు ఆభరణాల చోరీ








**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి కుత్బుల్లపూర్ లోని ధనలక్ష్మి జ్యువెలరీ వర్క్స్1 గ్రాము గోల్డ్ షాపు లో దొంగ తనం రాత్రి షాపు షెట్టర్తాళాలపగులగొట్టి,దొంగతనానికి పాల్పడిన దుండగులు.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో ధనలక్ష్మి జ్యువలర్ షాప్ లో దొంగలు పడ్డారు.. రాత్రిపూట షట్టర్ తాళాలు పగలగొట్టి ధనలక్ష్మి వన్ గ్రామ్ గోల్డ్ షాప్ షట్టర్ లేపి లోపలికి వెళ్లిబంగారుఆభరణాలు దోచుకెళ్లారు.పాన్ బ్రోకర్స్ బంగారు కుదవపెట్టుకునే షాప్ అయిన జ్యువలర్స్‌లో బంగారు ఆభరణాలు అనుకొని గోల్డ్ పూత పోసిన ఆభరణాలను దోచుకెళ్లారు. షాపు యజమాని పిర్యాదు తో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంను రప్పించి దర్యాప్తు ప్రారంభించారు.. అక్కడికి వచ్చిన బాలానగర్ ఎసిపి దొంగతనం జరిగిన షాపులో యజమాని ద్వార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత సొమ్ము చోరికి గురైందన్న సమాచారం తెలియదని జ్యువలర్ షాపు యజమాని అంటున్నారు

# డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025 వేడుకలు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడలో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లోనిర్వహించిన డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025 కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యేకెపి. వివేకానంద్ముఖ్య అతిథిగా హాజరైజ్యోతిప్రజ్వలనతోకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలువంటివాటినిపెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# అధికారుల అండతో చెరువు శిఖం మాయం

- బడా నేతల హస్తం ఉందన్న బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్
- 80 ప్లాట్ల నుండి 28 ప్లాట్ల అమ్మినట్టు వెల్లడి




**మేడ్చల్- ఆగస్టు 22:(నవభూమి ప్రతినిధి )** మేడ్చల్ ఎర్ర చెరువు శిఖం భూమికి కొందరు ఎసరు పెట్టారని బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఎఫ్ టి ఎల్ లో ఉన్న స్థలాన్ని అమ్ముకొని జేబు లు నింపుకున్నారని విమర్శించారు. ఇందులో మొన్నటివరకు బిఆర్ఎస్ లో ఉండి కాంగ్రెస్ లోకి వచ్చిన నేతలు ఉన్నారని, తక్కువ ధరకే ప్లాట్లు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు ప్లాట్లను అమ్మేసి సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. మేడ్చల్ మాజీ ఉపసర్పంచ్ దీపిక నరసింహారెడ్డి తో పాటు మరికొందరు కాంగ్రెస్ నేతల హస్తం ఉన్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.వివరాలు ఇలా ఉన్నాయిమేడ్చల్ ఎర్ర చెరువు ( ముకుంద సినిమా ధియేటర్ వెనుక ) ఎఫ్ టి ఎల్ లో ప్లాట్లు చేసి అమ్ముకున్నారనేది బిజెపి నేత శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ. ఆయన చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మేడ్చల్ ఎర్ర చెరువు శిఖం సమీపంలో సర్వేనెంబర్ 1117,1117/1,1117/2 1117/3 లో దాత్రిక కుటుంబానికి స్థలం ఉంది. ఇందులో 30 శాతం రెసిడెన్షియల్ కు పనికిరాగా, 70 శాతం ఎఫ్ టి ఎల్ లో ఉంది. అయితే ధాత్రిక కుటుంబ సభ్యులు రెసిడెన్షియల్ కు సంబంధించిన 30 శాతం స్థలంతో పాటు ఉన్న 70 శాతం స్థలాన్ని ప్లాట్లు



చేశారు. 200 స్క్వేర్ యాడ్స్ చొప్పున 80 ప్లాట్లను చేశారు. అయితే ఈ 80 ప్లాట్లను దాత్రికా కుటుంబం నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త మర్రి నరసింహారెడ్డి తో పాటు మరికొందరు కాంగ్రెస్ నేతలు 80 ప్లాట్లను అతి తక్కువ ధరకు 25 లక్షలకు కొనుగోలు చేశారని బిజెపి నేత శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రెసిడెన్షియల్ కు ఉపయోగపడు ప్లాట్లను ఆపుకొని ఎఫ్ టి ఎల్ ఉన్న ఉన్న ప్లాట్లను అధిక ధరలకు అమ్ముకున్నారని బిజెపి నేత శ్రీనివాస్ గౌడ్ ఆరోపిస్తున్నారు. గత జులైలో దాదాపు 28 ప్లాట్ల కు రిజిస్ట్రేషన్లు జరిగాయని, ఎఫ్ టి ఎల్ లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని బిజెపి నేత శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నిస్తున్నారు.

**హైడ్రా దృష్టి సాధించాలి**

మేడ్చల్ ఎర్ర చెరువులో శిఖం భూమిలో ప్లాట్లు చేయడంపై హైడ్రా దృష్టి సారించాలని బిజెపి నేత శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కాలనీ, వినాయక నగర్ కాలనీ వాసులు గత నాలుగేళ్ల నుండి ఈ అంశంపై అధికారులకు దరఖాస్తులు ఇస్తున్న ఫలితం లేకుండ పోతుందని ఆరోపించారు.అన్ని ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ తీసుకున్నాము మేడ్చల్ ఎర్ర చెరువు సమీపంలో చేసిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చెల్లించామని మేడ్చల్ మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి తెలిపారు. గిట్టని వారు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ఇందులో ఎలాంటి తప్పిదాలు లేవని పేర్కొన్నారు.

# వర్సిటీల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి: యుఎస్ఎఫ్ఐ

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** వర్సిటీలా అభివృద్ధికై ప్రత్యేకమైన నిధులు కేటాయించి వర్సిటీల పరిరక్షణకై ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేయాలి యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో మౌలిక అవస్థలు కల్పించాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అనంతరం ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏం చంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీలా అభివృద్ధికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు బోధ నేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని కాంట్రాక్ట్ లెక్చలేర్స్‌ను సుదీర్ఘకాలం కొనసాగిస్తున్నారని ప్రభుత్వానికి తెలిపారు. ల్యాబ్ పరికరాలు ,హాస్టల్స్, మెస్, స్పోర్ట్స్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రతి పీహెచ్డీ విద్యార్థికి నెలకి 25000 ఫెలోషిప్ అందించాలని కోరారు. అదేవిధంగా స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు యూనివర్సిటీలకు క్రమంగా నిధులు తగ్గాయని,అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు శూన్యం, కొత్తగా మహిళ, ఫారెస్ట్ యూనివర్సిటీలను తీసుకువచ్చినా కూడా కనీసం సౌకర్యాలు ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టలేదు. నిధులు లేక బాసర త్రిబుల్



ఐటీ విద్యార్థుల ఆందోళన చూసాం. విద్యార్థులకు మెస్, ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు లేవు. రేకుల షెడ్డు పాత భవనాలలో హాస్టల్లో నడుస్తున్నాయి. నిధులు విడుదల చేయక నిర్లక్ష్యం వహిస్తూ యూనివర్సిటీల ప్రాధాన్యత తగ్గించే కుట్రలు చేస్తున్నారు. సరేనా భోజన సదుపాయాలు, వైద్య వసతి సదుపాయాలు లేవు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలకు సూచించారు. యూనివర్సిటీలకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి వాటి అభివృద్ధిపై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలుసహకరించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల అభివృద్ధికై తగిన కార్యాచరణ తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి ,సంతు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత చల్లా వెంకటరెడ్డి పటేల్ మృతి

**చింతకాని, నవభూమి, ఆగస్టు 22:** మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గ్రామ మాజీ పోలీస్ పటేల్ చల్ల వెంకటరెడ్డి అలియాస్ పటేల్ వెంకటరెడ్డి అనారోగ్య కారణంతో శుక్రవారం మృతి చెందారు. పటేల్ వెంకటరెడ్డి భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. వెంకటరెడ్డి మనవడు చల్లా భద్రారెడ్డిని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మండల నాయకులు ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, బొప్పారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే అలీం, నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున, ఇనుకుళ్ళ నాగసురారెడ్డి, అలవాల జనార్దన్ రావు ,వాకా కనకా రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు వత్సవాయి జానకి రాములు, సిపిఐ నాయకులు మండే రామలింగయ్య, మండే కృష్ణయ్య చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, నకులూరి సొందులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

■ ఎర్ర జెండా వద్దకు వెళితే నీడ దొరుకుతుందనే పేదల నమ్మకాన్ని కాపాడుకునే ఉద్యమ కార్యాచరణ ఉండాలి

■ సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)-** కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్ గాజుల రామారంప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ శ్రేణులు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్దం కావాలని, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలోపార్టీప్రాతినిధ్యంపెంచుకోవడం ద్వారా పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్'గాజుల రామారంలోనికామ్రేడ్ఎన్ .బాలమల్లేశ్' హాల్‌లో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో మూడవ రోజు శుక్రవారం చాడ వెంకట రెడ్డి సందేశమిచ్చారు. సభలో చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాలేదని, తగిన గుర్తింపు రాలేదని విమర్శలు ఉన్నాయని, అయితే భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చరిత్ర కలిగిన ఎర్ర జెండా వద్దకు, సిపిఐ వద్దకు వెళితేనే తమకు నీడ నివాస స్థలం దొరుకుతుందనే నమ్మకం నేటికీ పేదల ప్రజలలో ఉండడం సిపిఐ గర్వకారణమన్నారు. ఆ నమ్మకాన్ని కాపాడుకునే విధంగా భూపోరాటాల ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. రాష్టంలో ధరణి పోయి భూభారతి వచ్చినప్పటీ క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. ఇప్పటికీ గ్రామ స్థాయిలో భూ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేపట్టాలన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఉద్యమాలే ఊపిరి అని, తెలంగాణ రాష్ట్రంలో పార్టీని విస్తరించడానికి, బలోపేతం చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకులు, శ్రేణులు కంకణబద్దులు కావాలన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరుతో నియతృంత్వ, ఫాసిస్టు పాలనను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదవాది, ఆర్ఎస్ఎస్ వ్యక్తి గత 11 ఏళ్లుగా ఢిల్లీలో ఎర్ర కోటపై జాతీయ జెండాను ఎగురవేయడందురదృష్టకరమన్నారు. ఈనేపథ్యంలోబిజెపినిఎదుర్కొనేందుకు వామపక్ష పార్టీలు ఆచీతూచీ అడుగులు వేయాలన్నారు. బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 'బిజెపికి ఆటావో దేశ్‌కో బచావో' నినాదంతో దేశ వ్యాప్తంగా ప్రచారాన్ని సిపిఐ నిర్వహించిందని గుర్తు చేశారు.

## వికలాంగులకు సైకిల్ వీల్ చైర్సస్,కర్రలు అందజేసిన మేడ్చల్ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి






**మేడ్చల్-ఆగష్టు22:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మలిపేద్ది నవీన్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిల్స్ చేతి కర్రలు వీల్చేర్స్ పంపిణి చేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి , పాల్గొని వికలాంగులకు వీల్చేర్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ పీరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ , మాజీ కార్పొరేటర్లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ : బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై బీజేపీ పోరాట అన్యాయ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు ఈ రోజు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా ప్రజలను మోసం చేసిన తీరును తీవ్రంగా నిరసిస్తూ బీజేపీ ఈ పోరాటంనిర్వహించింది. శాంతియుతంగా కొనసాగుతున్న ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అన్యాయంగా అరెస్టులు జరపడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం. ప్రజాస్వామ్య హక్కులను హరించడం ద్వారా కాంగ్రెస్ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ అరెస్టుల్లో ముఖ్యంగబీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీ కట్ట కుమార్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సుబ్బారావు చక్రి శ్రీధర్ వర్మ శ్రీ కృష్ణయ్యశ్రీ వసంత్ శ్రీ విమేష్ తో పాటు అనేకమంది బీజేపీ కార్యకర్తలు కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. హామీలు అడిగితే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమాన పరచడమే. ఈ దమనకాండను బీజేపీ ఎంతమాత్రం సహించబోదని, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేసతామ్

## పందిళ్ళపల్లిలో చోరీ

**చింతకాని, నవభూమి, ఆగస్టు 22 :** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వత్సవాయి వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు రోజుల క్రితం ఖమ్మంలో ఉన్న తన కూతురు దగ్గరకు వెళ్లాడు.

ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించిన చుట్టుపక్కల స్థానికులు వెంకటేశ్వర్లకు సమాచారం అందజేశారు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగిన విషయాన్ని స్థానిక పోలీసులు అందజేశారు. ఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

# దళితులపై దాడిచేసి మర్వాడీలను వదిలిపెట్టం

■ దళిత సంఘాల హెచ్చరిక



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** మార్వాడిలా దోపిడి వ్యాపారం పై జరుగుతున్న ఉద్యమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం దళిత సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి మార్వాడీలు అంటే మాకువ్యతిరేకంకాదు మార్వాడిచేస్తున్న దొంగ వ్యాపారం పై మా పోరాటం దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు అన్నారు సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే తెలంగాణ శ్యామ్ ఓయూ ప్రజా కళాకారుడు శంకర్ ను సూరారం పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారు. దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్ర దళిత సేన జాతీయ అధ్యక్షుడు జేమ్స్ ప్రజాకవి జయరాం దళి దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ దేవయ్య అరెస్టు అయిన వారిని పరామర్శించారు .సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ ప్రకారం ఎక్కడనైనా నివసించే హక్కు భారత పౌరులకు ఉందని



శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే అరెస్టు చేయడం సరికాదని ఖండించారు కానీ తెలంగాణలో మార్వాడి వ్యాపారులు నాసిరకం సరుకులు తెచ్చి వ్యాపారాలు చేయడం ఎదుటి వ్యాపారులను అంటే తెలంగాణ వ్యాపారులను కించ పరిచేవిధంగా ప్రవర్తించడం చట్ట విరుద్ధమని అని అన్నారు మార్వాడీలు అంటే మాకు వ్యతిరేకం కాదు కానీ వారు చేసే నకిలీ వ్యాపారానికి వ్యతిరేకందళితులపై దాడిచేసే మార్వాడీలను వదిలి పెట్టమని తెలంగాణల వ్యాపారం చేసుకుంటు తెలంగాణ వాళ్ల పై దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు మార్వాడి వ్యాపారులపై ప్రభుత్వం నిఘా పెంచి నకిలీ వస్తువుల పై చర్యతీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అరెస్టు తీవ్రంగా ఖండించారు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శంకర్ రెడ్డి సీఐ కృష్ణ స్పందించి అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు

# రైతాంగాన్ని నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజల కష్టాలను తొలగించడానికి తాము మాత్రమే ఏకైక దిక్కు అన్నట్టు అబద్ధపు ప్రచారాలు సాగించే కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే తమ అసలు రూపం జిత్తులమారి నక్క పనితీరు బయటపెడతారు అని విమర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని రైతుల సమస్యలపై మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ సవతి తల్లి వివక్షత మరొకవైపు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అసమర్థత వల్ల ఈ ప్రాంత రైతాంగం పూర్తిగా నష్టపోతుంది. అసెంబ్లీ ఎన్నికల ప్రధాన హామీ రైతు రుణ మాఫీ అమలు చేయలేక అనేక పరిమితులు పెట్టి మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో 50% రైతులు రుణ మాఫీ కాక ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. ఒక్క ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1189



మంది రైతుల 8 కోట్ల 88 లక్షల రూపాయలకు పైగా రుణాన్ని అడిట్ పేరుతో ఎగనామం పెట్టిన దుర్మగపు ప్రభుత్వం. ఇట్టి అంశంపై సంస్థ ఎండి పూర్తి వివరణతో కూడిన లేఖ రాసినప్పటికీ ఇప్పటికీ రుణ మాఫీ కాకపోవడం దుర్మార్గం. అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్ సర్కారు రైతు భరోసా పథకానికి కూడా తూట్లు పొడుస్తూ అనేక మంది రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని ఎగవేస్తుంది. ఇన్ని రకాల ప్రభుత్వ అడ్డంకులకు తోడు ప్రకృతి ప్రకోపాన్ని కూడా లెక్కచేయక మొండి ధైర్యంతో ముందుకు వెళ్ళి పంట పండించిన రైతన్న పంట కొనుగోళ్లపై కూడా ప్రతి సారి నిర్లక్ష్యాన్ని నేనే స్వయంగా ప్రతి ప్రశ్నించడం జరిగింది.. ఈ విధంగా మేడ్చల్ నియోజకవర్గం ముఖ్యంగా ఘట్కేసర్ రైతాంగానికి సంబందించిన రుణ మాఫీ పై కుంటి సాకులు మాని రుణ మాఫీని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను...

# ఛలో సెక్రటేరియట్ ముట్టడి తరలి వెళ్లిన బిజెపి నాయకులు

### బిజెపి నాయకుల అరెస్టు: విడుదల





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి దాసు నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత యువ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కొ-కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ నాయకులు సుబ్బారావు మనీశ్వర రావు అరెస్టు చేసి అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది

# శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం - 129వ డివిజన్, టిఎస్ఐఐసి కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి "అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు సురేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, కాలనీ అధ్యక్షులు నేతి రాజ్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన రెడ్డి, సత్తి రెడ్డి, ఆకుల శ్రీధర్, సంపంగి వెంకటేష్, సురేందర్ రెడ్డి, యాదమ్మ, అన్నపూర్ణ, రమ్య, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ- వ్యక్తి మృతి

**గార్ల, నవభూమి, ఆగస్టు 22:** గార్ల మండలం తిర్లాపురం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గార్లకు చెందిన మత్స్యకారుడు మృతి చెందాడు. గార్ల బెస్త బజారుకు చెందిన బాదం సురేందర్ (47) చేపల వేటకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఏ టి ఎం లలో నగదు జమ చేసే వాహనం ఢీకొట్టింది. దీంతో సురేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల పోలీసులు తెలిపారు.

# సిపిఎం కుత్బుల్లాపూర్ మండల సీనియర్ నాయకులు

## కామ్రేడ్ మహమ్మద్ సలీం అకాల మరణం పార్టీకి తీరని లోటు

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22:(నవభూమి ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కుతుబుల్లాపూర్ మండల సీనియర్ నాయకులు రోడా మేస్త్రి నగర్ బి వాస్తవ్యులు, కామ్రేడ్ మహమ్మద్ సలీం అకాల మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు ,కామ్రేడ్ సలీం భౌతిక కాయం పై పార్టీ జెండాను కప్పి ఉద్యమ సహచరునికి జోహార్లు అర్పించిన పార్టీ నాయకులు అనంతరం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ తుదకంటూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన నిజమైన కార్యకర్త.మొత్తం కుటుంబాన్ని పార్టీలో కి తీసుకుని వచ్చిన త్యాగధనుడు పార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లో జరిగిన భూ పోరాటంలో పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ స్థలాలు పేదలతో ఆక్రమించి న సందర్భంలో పోలీసులు లాటి ఛార్జ లను లెక్కచేయకుండా ప్రజల పక్షాన పోరాడిన నాయకుడని 2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో ప్రజలను సమీకరించి పోరాడిన నాయకుడు కామ్రేడ్ సలీం పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా తన వంతు కృషి చేస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే నాయకుడని ఆరోగ్యం సహకరించకున్నా పట్టుదలతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకుడని కడవరకు కమ్యూనిస్టుగా ఉండి ఎర్ర జెండా నీడలో ఒదిగిన కామ్రేడ్ సలీం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని

వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రావుల వరప్రసాద్ పార్టీ జిల్లాకమిటీసభ్యులుబొడిగలింగస్వామి మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య రావుల స్వాతి ఈ దేవదానం కరుణాకర్, బురాన్ జాకీర్ హుస్సేన్ ఆరిఫ్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ బాచుపల్లి డబల్ బెడ్ రూమ్

## ఇండ్ల నిర్మాణంలో నాణ్యత, సాంకేతికత,భద్రత వైఫల్యాలు

- బాచ్‌పల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ ఇళ్ళ సందర్శన
- సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి సత్యం





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 22బీ(నవభూమి ప్రతినిధి)** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లో నాణ్యత భద్రతా ప్రమాణాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించ నందున నివాసిత లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి వెంకట రామయ్య.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఎం పార్టీ నాయకత్వ బృందం పర్యవేక్షించింది. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి ప్రజానీకంతో వారి యొక్క సమస్యలు , ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి సత్యం , మండల కార్యదర్శి బి వెంకటరామయ్య డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. సెల్లార్లు నిరుపయోగంగా ఉన్నాయని, నిర్మాణాలకి మూల స్తంభాలైన పిల్లర్లు మరియు గోడల్లో నుంచి ఫ్లోరింగ్ లో నుంచి నీళ్లు ఊరుతున్నాయన్నారు. నిర్మాణానికి మూల స్తంభాలైన పిల్లర్లు గట్టిగా లేక భవిష్యత్తులో నిర్మాణాలు కుంగిపోయిన కూలిపోయిన ఆశ్చర్యం లేదన్నారు. సామాన్య ప్రజానీకం యొక్క ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వము అధికారులు కాంట్రాక్టర్లు నాణ్యతలేని నిర్మాణాలు చేయడం దుర్మార్గమన్నారు. డ్రైనేజీ పైప్ లైన్ కెపాసిటీకి సరిపోను డయామీటర్ లేకపోవటం వల్ల డ్రైనేజీ రోడ్లమీద పొంగిపొర్లుతుందన్నారు. లిఫ్టులు సెల్లార్ వరకు నిర్మాణం చేసి సెల్లార్లో నీరు ఊరటం వల్ల లిఫ్ట్ గ్రౌండ్ ఫ్లోర్ వరకే ఉపయోగపడుతుందని సెల్లార్ లిఫ్ట్ గోతుల్లో నీరు నిలవ ఉండటం వల్ల కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనలో బిక్కుబిక్కుమంటున్నారన్నారు. మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయటంలో కూడా ప్రజానీకానికి కావలసిన డిమాండ్ నీటి సరఫరాకు కావలసినంత వాటర్ సంపు నిర్మాణం చేయలేదన్నారు. తగినంత సమయం నీరు విడుదల చేయకపోవడం వల్ల ప్రజానీకం అందరికీ సరిపోను నీరు లభించడం లేదన్నారు. కార్మికులు కష్టజీవులు మధ్యతరగతి ప్రజానీకం, నివాసం ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ప్రారంభించి నిలుపుదలు చేశారన్నారు. వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఉదయం 7:30 నుంచి రెండు ట్రిప్పులు, సాయంత్రం రెండు ట్రిప్పులు వేసే విధంగా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజానీకానికి కరెంటు బిల్లులు , వాటర్ బిల్లులు ఇవ్వటం లేదని, ఒకేసారి వేలు రూపాయలు చెల్లించాలంటే ప్రజానీకం అనేక ఇబ్బందులు పాలు అవుతారన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి. అదేవిధంగా చెత్త డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి తరలించాలని అప్పటివరకు చెత్త రీసైక్లింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టి ప్రజానీకం అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలి అన్నారు. తొమ్మిదో ఫ్లోర్ పైన వర్షపు నీరు నిలవ ఉండటం వలన నైన్త్ ఫ్లోర్లో స్లాబు మరియు గోడలు వెంపట నీరు లీక్ అవ్వటం నివారించాలన్నారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ ను, బస్తీ దవాఖాన, ప్రభుత్వ స్కూలు, రేషన్ షాప్ ఏర్పాటు చేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అసాంఘిక శక్తులు విజృంభించకుండా ప్రజలకు భద్రత కల్పించే దానికి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలన్నారు. నిజాంపేట్ బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ లలో నివాసం ఉంటున్న ప్రజానీకం అందరూ ఐక్యంగా ఉండి కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. బాచుపల్లి మండల సిపిఎం పార్టీ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మీతో కలిసి ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. సోమవారం అనగా 25వ తేదీ స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ చలో కలెక్టరేట్ పిలుపునిచ్చిందని ఆ పిలుపులో స్థానిక డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్కు స్థానిక ప్రజానీకం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మండల నాయకులు సంతోష్, ఎం శంకర్ ,ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు కోటేశ్వరరావు,ఎన్. బాల పీరు, పి స్వామి, బి.వి. స్వామి,డేవిడ్ స్వామి, రాజేష్ అక్బర్ అలీ ఖాన్ లక్ష్మీ ప్రసన్న కుమార్ మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ సొసైటీ నాయకులు స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

# 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**(1 వ పేజీ తరువాయి)** వీటితోపాటు పవర్ ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్షిప్ ఏర్పాటు ఇవన్నీ నిర్దేశిత సమయాన్ని నిర్ణయించుకొని ముందుకు పోతున్నామని తెలిపారు. బీహెచ్ఈఎల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. పవర్ ప్లాంట్ పరిసరాలలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా, రహదారులు దెబ్బతినకుండా ప్రత్యేకంగా సిసి రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూ సేకరణకు అవసరమైన నిధులను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కొద్ది మంది నాయకులు రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. 1978లో నే నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జపాన్ నుంచి మిత్సుబిషి వంటి కంపెనీల నుంచి యంత్రాలు తెప్పించి పంపుడు స్టోరేజ్ టెక్నాలజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో రాష్ట్రంలో నిర్మించిన హైడల్, థర్మల్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులు గొప్పగా నడుస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో చేపట్టిన భద్రాద్రి పవర్ యూనిట్ రాష్ట్రానికి గుద్ది పండగ మారింది అన్నారు. దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుంది అన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఉద్యోగాలను కంప్యూటర్లో పెడితే వారు డౌన్లోడ్ చేసుకొని వెళ్ళిపోతారు, సమావేశం నిర్వహించడం డబ్బులు ఖర్చు చేయడం ఎందుకని 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వలేని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం మానవ విలువలతో కూడింది, డౌన్లోడ్ చేసుకుని వెళ్ళిపోయేది కాదు, అంతా కలిసి ఒక కుటుంబ సంబంధంతో పండుగల నిర్వహించుకునే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం వివరించారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు రాక సుదీర్ఘకాలంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వాసితులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని గొప్ప సంకల్పంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా 500 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇవ్వగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ ఉద్యోగాల నియామకం మూలంగా 500 కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సేవలు అందించాలి అన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాల కోసం ప్రస్తుత మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా పోరాటం చేశారని. వారి సంకల్పం నేడు సహకారం అయ్యింది అని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన వారు ఉన్నారు అని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ అంటే కేంద్రంలోని సోనియా నాయకత్వంలో పనిచేసిన యూపీఏ ప్రభుత్వంలో గిరిజనులు గౌరవంగా బతికేందుకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం చేయడంతోనే వారికి భూములు దక్కాయి అని తెలిపారు. కేంద్ర నిర్ణయంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో లక్షలాది మందిగిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించారని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఉన్న వారికి కూడా భూములు కోల్పోతే ఉద్యోగాలు ఇవ్వాలని నేటి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆనాడు మానవీయ కోణంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే, నేడు ఆర్ఓఎఫ్ఆర్ నిర్వాసితులకు సైతం ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో భూ సేకరణ చట్టం తీసుకువచ్చిందని ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు సైతం ఇతర రైతుల మాదిరిగా భూమి కోల్పోతే నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. తెలంగాణ జెన్కో విధుల్లో ఉండి ప్రాణాలు కోల్పోయిన 159 మంది బాధిత కుటుంబాలకు రెండోసారి మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఒకసారి మాత్రమే కారుణ్య నియామకం చేపట్టేదని కానీ మనసున్న తమ ప్రభుత్వం రెండోసారి కూడా కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు

# దరువు అంజన్నకు దాశరథి - సినారే అవార్డు ప్రదానం

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 22:(నవభూమి ప్రతినిధి)** ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది, జానపద, సంగీత,విద్య,సాహిత్య, సామాజిక సేవా, రంగాలలో సేవ చేసిన వారిని అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని మరియు డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతిని కలుపుకొని సంయుక్తంగా నిర్వహించిన దాశరధి సినారే ఎక్సలెన్స్ అవార్డు 2025 ప్రజావాగ్గేయ కారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్నకు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇందిరా మాట్లాడుతూ దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచాడని ఎంతో పోరాటపటిమ కనబరిచాడని అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా జానపద సాహిత్య, సామాజిక సేవ, విద్య రంగాలలో ఎనలేని ప్రతిభ కనబరుస్తున్నాడని అందుకుగాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆమె హర్ష భావం వ్యక్తం చేశారు, ఉపాధ్యక్షులు విల్సన్ మాట్లాడుతూ దరువు అంజన్న కళారంగానికి మరియు సామాజిక రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆదరణ లేని కళాకారులకు ఒక దారి చూపిస్తున్నాడని ఆయనకు ఈ అవార్డు లభించడం గర్వంగా ఉందని అన్నారు, ప్రముఖ గాయని ప్రసన్న మాట్లాడుతూ ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు దాశరధి సినారె 2025 ఎక్సలెన్స్ అవార్డు దరువు అంజన్న లాంటి ప్రజా కళాకారులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా




అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకుంటుందని వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తుందని భవిష్యత్తులో మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి కళాకారులను ఉత్సాహపరుస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషా సాంస్కృతిక టూరిజం ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు తమపై నమ్మకంతో ఇచ్చిన సలహాదారుల బాధ్యతను గురతర బాధ్యతతో నిర్వహిస్తామని ఆయన అన్నారు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు నేను చేస్తున్న సేవలను గుర్తించి దాశరథి కృష్ణమాచార్య డాక్టర్ సి.నారాయణరెడ్డి సంయుక్త అవార్డును ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి సందర్భంగా సంపూర్ణ శ్రద్ధాంజలి

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

హైదరాబాద్ ప్రజల సేవ, సామాజిక ఉన్నతి, విద్యా సాధికారతకు తమ జీవితాన్ని అర్పించిన పురళేఖా పురుషుడు, రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి (22 ఆగస్టు 1869 - 1953) జన్మదినోత్సవ సందర్భంగా, ఈనాడు మనమంతా కృతజ్ఞతా హృదయాలతో వారి స్మృతిని గౌరవిస్తున్నాము.

**ఒక అన్వేషకుడు..నిజమైన ప్రజా సేవకుడు**

వనపర్తి సంస్థానంలోని రాయన్నపేటలో 1869 ఆగస్టు 22న జన్మించిన రాజా బహదూర్ గారు చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయి, ప్రారంభ జీవితంలోనే అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. వాహబ్ అనే శ్రీమంతుడి సంరక్షణలో పెరిగి, ఒక నైతికతా పరాయణ నాయకులుగా రూపుదిద్దుకున్నారు.

కేవలం 18 సంవత్సరాల వయస్సులో హైదరాబాద్ పోలీస్ సర్వీస్లో తమ ప్రయాణాన్ని ప్రారంభించి, హైదరాబాద్కు మొదటి భారతీయుడు మరియు మొదటి హిందూ కోట్వాల్ (పోలీస్ కమిషనర్) అయ్యారు. ఈ పదవిలో వారు 14 సంవత్సరాలు విలక్షణమైన సేవ చేశారు.

వారి సమగ్రత అవిశ్రాంత సమర్పణకు నిజాం నుండి "రాజా బహదూర్" బిరుదు బ్రిటిష్ ప్రభుత్వం నుండి (ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్) పురస్కారం లభించాయి.

**విద్యా వక్త**

రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి జీవితాలను మార్చేది విద్యేనని దృఢంగా నమ్మేవారు:

1917/1918లో,లిలి గ్రామీణ వెనుకబడిన పరిస్థితుల నుండి వచ్చిన విద్యార్థులకు సురక్షితమైన నివాసం విద్యా అవకాశాలను అందించే లిలిరెడ్డి హాస్టల్ స్థాపనలో వారి పాత్ర అత్యంత కీలకమైనది.

మూసివేయబడే ప్రమాదంలో ఉన్న నారాయణగూడా గర్ల్స్ హైస్కూల్ మాదపతి హనుమంతరావు గర్ల్స్ హైస్కూల్ వంటి ముఖ్యమైన సంస్థల అస్తిత్వాన్ని కాపాడి, వాటి వృద్ధికి దోహదపడ్డారు.

1924లో హైదరాబాద్లో మహిళలకు అత్యంత ప్రాచీన కళాశాలలలో ఒకటైన రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి మహిళా కళాశాల స్థాపనలో ప్రముఖ



పాత్ర పోషించారు. ఇది తరాల తరాల మహిళలకు ఉన్నత విద్య ద్వారా సాధికారతను నిలబెట్టింది. తెలుగు భాషపై గాఢమైన నమ్మకం ఉన్న వారు, దాని అధ్యయనం సంరక్షణ కోసం అవిశ్రాంతంగా పని చేశారు. సరళత, సేవ శాశ్వత ప్రభావం కలిగిన జీవితం ప్రసిద్ధి గౌరవాలు ఉన్నప్పటికీ, రాజా బహదూర్ సరళత, నిజాయితీ సేవా మనస్కతతో ప్రసిద్ధి చెందిన వినమ్ర నిస్వార్ధ వ్యక్తిగా మిగిలారు. 1953లో వారి అమరులైనప్పటికీ, ఒక శక్తివంతమైన వారసత్వాన్ని వెనకేసి వెళ్లారు.

వారి పేరు విలువలు ఈ క్రింది వాటి ద్వారా ఇప్పటికీ జీవిస్తున్నాయి:

రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ

జీవితాలను మార్చివేస్తూనే ఉన్న విద్యాసంస్థలు హాస్టళ్లు

**ప్రత్యేక ఆదరాంజ**

ఈ గంభీరమైన ప్రేరణదాయక సందర్భంగా, ఈ మహానుభావుని జీవితం కృషిని స్మరించుకుంటూ, తాను జారీ చేసిన ఆలోచనాత్మకమైన హృదయస్పర్శి ప్రెస్ నోటుకు, ఎమినెంట్ ఎడ్యుకేషనిస్ట్, పర్యావరణవేత్త, నేషనల్ ఆలోచకుడు ఆర్బీవీఆర్ఆర్ సంస్థల లైఫ్ బర్, లోటస్ లాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, హైదరాబాద్ చైర్మన్ లిలిడాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

**మనం స్మరించుకుందాం**

సేవ, విద్య మరియు వినమ్రత యొక్క శక్తిని ఈ జయంతి మనకు గుర్తుచేస్తుంది. మెరుగైన, మరింత దయగల సమాజాన్ని నిర్మించడానికి మనం పని చేస్తున్నప్పుడు, రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి జీవితం నుండి ప్రేరణను పొందండి. జై హింద్ జై తెలంగాణ ఒక నిజమైన లెజెండ్ కు శ్రద్ధాంజలి

# రాష్ట్రంలో బిజెపి బలపడుతుందని భయంతోనే అక్రమ అరెస్టులు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 22:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్రంలోని ప్రజలకు సరైన మౌలిక వసతుల కల్పన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన చలో సీక్రెట్రే ట్కార్యక్రమానికి వెళ్లడానికి ప్రయత్నించిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి నాయకులను అక్రమ అరెస్టు చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఈ సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలపడుతుందనేటువంటి దురుద్దేశంతోనే కాకుండా ప్రజల హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున ప్రశ్నించడానికి సిద్ధమవుతున్న భాజపా నాయకులను అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు అరెస్టు చేసినటువంటి



వారిని మధ్యాహ్నం స్టేషన్ నుండి పంపించారని తెలియజేశారు